



# సూర్య

నేటి దినపత్రిక


www.suryaa.com

19వ వసంతంలోకి ...

# ఎన్టీఆర్ కృష్ణా

శుక్రవారం 27 ఫిబ్రవరి 2026 పేజీలు 8



దార్శనికతకు అనుగుణంగా

# ఎన్‌హెచ్-65 విస్తరణ



- భవిష్యత్తు అవసరాల మేరకు రహదారి అభివృద్ధి
- విజయవాడ నగర రద్దీకి అనుగుణంగా పై వంతెనలు
- నవ్య రాజధానికి అనుసంధానంగా ఎన్‌హెచ్ నెట్‌వర్క్
- ఎన్‌హెచ్ ప్రాజెక్టులపై భాగస్వాముల సమావేశంలో

ఎంపీ కేశినేని శివనాథ్

వివరాలు 2లో



# మే 3న నీట్ పరీక్షలు

సజావుగా నిర్వహించేందుకు

అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం

కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

వివరాలు 2లో..

గ్రామాల్లో డొంక రోడ్ల అభివృద్ధికి

# నిధులు మంజూరు చేయండి

మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్



జి.కొండూరు మేజర్ న్యూస్ : మైలవరం నియోజకవర్గం గ్రామీణ ప్రాంతాల్లో డొంక రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గురువారం మాట్లాడుతూ రైతులు వ్యవసాయ ఉత్పత్తులను డొంక రోడ్లపైనే తరలిస్తారని అన్నారు.గడచిన ఏడేళ్లుగా ఎన్నో ప్రకృతి వైపరీత్యాల వల్ల డొంక రోడ్లు చాలా చోట్ల

మిగతా 2లో...



# నేడు కంకిపాడుకు సీఎం చంద్రబాబు

పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ

2లో..



# నీట్-2026కు పూర్తిస్థాయిలో సన్నద్ధత

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

2

# రసజ్ఞులనైతం రంజింపజేసిన నాట్యాంశాలు

8



సెంట్రల్‌లో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి

# సెకండ్ ఫ్లైఓవర్ అత్యవసరం



ఏపీ అసెంబ్లీలో ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావు గళం

విజయవాడ సెంట్రల్, మేజర్ న్యూస్ : గురువారం ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాల్లో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో రోజురోజుకూ తీవ్రమవుతున్న ట్రాఫిక్ సమస్యలను ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. సింగ్ నగర్ నుండి పాతపాడు, నున్న, గన్నవరం

మిగతా 2లో

(మొదటిపేజీ తరువాయి)

## గ్రామాల్లో డొంక రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి



ధ్వంసమయ్యాయన్నారు. కానీ వీటి అభివృద్ధికి ఒక్క రూపాయి నిధులు కూడా కేటాయించలేదన్నారు. అన్నీ వున్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో నిధులు ఉన్నా కూడా వీటి వినియోగాన్ని ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. ఇది ఒక్క మైలవరం నియోజకవర్గానికే పరి మితమైన సమస్య కాదని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సమస్య అన్నారు. గతంలో ఏ.ఎం.సిల ఆధ్వర్యంలో డైరెక్టర్లు, స్థానిక పాలకులు అందరూ భాగస్వాములై మార్కెట్ యార్డుల నిధులు వెచ్చించి డొంక రోడ్లను అభివృద్ధి చేసేవారన్నారు.ప్రభుత్వం దీనిపై పరిశీలించి ఏ.ఎం.సి నిధులతో డొంక రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకునే విధంగా తగు అనుమతులు జారీ చేయాలని కోరారు.

## నీట్-2026కు పూర్తిస్థాయిలో సన్నద్ధత

### ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ, మేజర్ న్యూస్ :** నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) డైరెక్టర్ జనరల్ గురువారం నీట్-2026 పరీక్ష నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కలెక్టరేట్ నుంచి వర్చువల్‌గా హాజరయ్యారు. జిల్లాలో చేపట్టిన ఏర్పాట్లపై సమగ్ర నివేదికను సమర్పించారు. జిల్లాలో పరీక్ష నిర్వహణకు సంబంధించిన కేంద్రాలను సిద్ధంగా ఉంచడం, భద్రతా చర్యలు, సిబ్బంది నియామకం తదితర అంశాలపై వివరించారు. అదేవిధంగా ఎన్‌టీఆర్ జిల్లాలో పరీక్ష నిర్వహణను సీసీటీవీల ద్వారా పర్యవేక్షించేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. పరీక్ష పారదర్శకంగా, నిష్పాక్షికంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో ఎన్‌టీఆర్ జిల్లా నీట్ పరీక్షల సమన్వయకర్త డా. ఎం.గోపీకృష్ణ పాల్గొన్నారు. పరీక్ష నిర్వహణకు సంబంధించిన సిబ్బంది సమన్వయం, కేంద్రాల పర్యవేక్షణ తదితర అంశాలపై ఆయన వివరాలు తెలియజేశారు. జిల్లాలో నీట్2026 పరీక్షలను ప్రశాంత వాతావరణంలో, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లతో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సమగ్ర సన్నద్ధతతో ఉందని అధికారులు తెలిపారు.

## మే 3న నీట్ పరీక్షలు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** వచ్చే మే నెల 3వ తేదీన జరగనున్న నీట్ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఉన్నతాధికారులకు తెలిపారు. గురువారం మధ్యాహ్నం న్యూఢిల్లీ నుండి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ డైరెక్టర్ జనరల్ రాజేష్ లఖన్ నీట్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ కళాశాల విద్య కమిషనర్ భరత్ గుప్తాతో కలిసి రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ నగరంలోని వారి క్యాంపు కార్యాలయం నుండి పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో రెండు కేంద్రాలలో నీట్ పరీక్షలు నిర్వహించ నున్నామని అందులో కేంద్రీయ విద్యాలయం, కృష్ణ విశ్వవిద్యాలయం ఉన్నాయన్నారు. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేస్తున్నామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా నుంచి కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్, నీట్ పరీక్షల నిర్వహణ సమన్వయకర్త మొహమ్మద్ ఆసిఫ్ హుస్సేన్, పరీక్ష కేంద్రం పర్యవేక్షకులు సత్యనారాయణ పాల్గొన్నారు.

## సెంట్రల్‌లో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి సెకండ్ ఫ్లైఓవర్ అత్యవసరం

ప్రాంతాలకు వెళ్లే ప్రధాన రహదారిపై ప్రతిరోజూ లక్ష మందికి పైగా వాహనదారులు రాకపోకలు సాగిస్తున్నారు అని, వాహనాల సంఖ్య గణనీయంగా పెరగడంతో గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సభలో వివరించారు.. 1996 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబు నాయుడు హయాంలో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో కీలకమైన రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మించబడిందని గుర్తుచేశారు, ఆ సమయంలో ఆ ప్రాంత జనాభా సుమారు 50 వేల మంది మాత్రమే ఉండేదని... అయితే ప్రస్తుతం అదే ప్రాంతంలో 2 లక్షల మందికి పైగా ప్రజలు నివసిస్తున్నారని, అభివృద్ధి, పట్టణ విస్తరణతో ఈ రహదారి ప్రధాన కనెక్టివిటీ మార్గంగా మారిందని, పాతపాడు, గన్నవరం, నున్న ప్రాంతాలకు వెళ్లే వాహనాలన్నీ ఇదే మార్గాన్ని వినియోగించడం వల్ల ట్రాఫిక్ ఒత్తిడి మరింత పెరిగిందన్నారు.. ప్రజల సమయం వృథా కావడం, అత్యవసర సేవలకు అంతరాయం కలగడం, ప్రమాదాల ప్రమాదం పెరగడం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, ఈ నేపథ్యంలో సింగ్ నగర్ ప్రాంతానికి రెండో ఫ్లైఓవర్ నిర్మాణం అత్యవసరమని స్పష్టం చేసారు, రైల్వే శాఖకు ప్రతిపాదన పంపినట్లయితే, ప్రాజెక్టు వ్యయంలో 50 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తే మిగిలిన భాగాన్ని వారు కూడా నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నట్లు సూచించారని... విజయవాడ నగర అభివృద్ధి దృష్ట్యా, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని సెకండ్ ఫ్లైఓవర్ నిర్మాణానికి ఆమోదం తెలుపాలని ప్రభుత్వాన్ని బలంగా కోరారు, ప్రజల ప్రయాణ సౌలభ్యం నగర అభివృద్ధి ట్రాఫిక్ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం సెకండ్ ఫ్లైఓవర్ నిర్మాణమే సరైన దారి అని బొండా ఉమామహేశ్వరరావు స్పష్టం చేశారు

# దార్శనికతకు అనుగుణంగా ఎన్‌హెచ్-65 విస్తరణ





**ఎన్‌టీఆర్ జిల్లా, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్ :** రాష్ట్ర నవ్య రాజధాని అమరావతి, విజయవాడ నగర భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని జాతీయ రహదారుల నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయడం ముఖ్యమని.. ఈ నేపథ్యంలో ఎన్‌హెచ్-65 విస్తరణ ఉండాలని కోరుకుంటున్నట్లు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. గురువారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జాతీయ రహదారి ప్రాజెక్టులపై భాగస్వాముల (స్టేక్‌హోల్డర్స్) సమావేశం జరిగింది. జాతీయ రహదారులు, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ తదితర శాఖల అధికారులు హాజరైన ఈ సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్‌తో పాటు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు బోడె ప్రసాద్, వసంత వెంకట కృష్ణప్రసాద్, శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, గద్దె రామ్మోహన్‌రావు, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తదితరులు పాల్గొన్నారు. నేషనల్ హైవే-65 ఆరు వరుసల విస్తరణకు సంబంధించిన ప్రణాళికలపై చర్చించారు. విస్తృత ప్రజాప్రయోజనాలతో పాటు భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విస్తరణ పనులు చేపట్టాల్సి ఉందని గౌరవ ప్రజాప్రతినిధులు అభిప్రాయపడ్డారు. రైతుల ప్రయోజనాలకు ఇబ్బందిలేకుండా పనులు జరగాల్సి ఉందన్నారు.

సమావేశం అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడుతూ రెండు రాష్ట్రాలకు సంబంధించిన జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులతో పాటు గౌరవ ప్రజాప్రతినిధులు కూడా సమావేశానికి హాజరై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. హైదరాబాద్- విజయవాడ-మచిలీపట్నం ఎన్‌హెచ్ 65 విస్తరణకు సంబంధించి కొంతవరకు డీపీఆర్ తయారైందని.. ఈ డీపీఆర్‌ను పరిశీలించిన మీదట ఎక్కువమంది రైతులు ఇబ్బందిపడే అవకాశమున్నందున విస్తరణలో ప్రతిపాదించిన రెండు బైపాసులు (అంబారిపేట-ఐతవరం; కాచవరం-మూలపాడు-ఇబ్రహీంపట్నం వెస్ట్) బదులు పాత రహదారినే పటిష్ట ప్రణాళికతో విస్తరణతో అభివృద్ధి చేయాలని తీర్మానం చేయడం జరిగిందన్నారు. సూర్యాపేట, నకిరేకల్ తరహాలో ఎక్కడైనా ఊర్ల గుండా వెళితే ఆయా ప్రాంతాల్లో పై వంతెనలు వేస్తూ పనులు పూర్తిచేయాల్సి ఉందన్నారు. విజయవాడ నగరంలో కనకదుర్గమ్మ వారి ఫ్లై ఓవర్ నుంచి బెంజ్ సర్కిల్ వరకు అదేవిధంగా బెంజ్ సర్కిల్ నుంచి గంగూరు వరకు ఆరు వరుసల ఫ్లై ఓవర్లు వేయాల్సి ఉందన్నారు.

నగరంలోని అమెరికన్ హాస్పిటల్, వైవీ రావు హాస్పిటల్ ప్రాంతాన్ని ఆనుకుని ఉన్న ఎన్‌హెచ్‌ను ఎంజీ రోడ్డుకు అనుసంధానించడం కూడా ముఖ్యమన్నారు. గొల్లపూడి-జక్కంపూడి కాలనీ వరకు ఉన్న హైవే రోడ్డుకు సంబంధించి 3.5 కి.మీ. మేర స్లిప్ రోడ్డు ఇవ్వమని కోరుతున్నామని.. దీనివల్ల ఎన్‌హెచ్ 16, ఎన్‌హెచ్ 65, నాగపూర్ హైవేలకు అనుసంధానానికి దోహదం చేస్తుందని వివరించారు. ఎన్‌హెచ్ 65, ఎన్‌హెచ్ 16 కలిసే చోట ఒక క్లోవర్ లీఫ్ అవసరమని పేర్కొన్నారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలతో నివేదికను గౌరవ ముఖ్యమంత్రి, గౌరవ కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ, ఆర్ అండ్ బీ కార్యదర్శి, నేషనల్ హైవే అధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు వివరించారు. రాబోయే కాలంలో చక్కటి జాతీయ రహదారుల నెట్వర్క్ ఉండేలా చొరవ చూపనున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. సమావేశంలో ఎన్‌హెచ్ పీడీ (విజయవాడ) ఎం.విద్యాసాగర్, ఎన్‌హెచ్ పీడీ (హైదరాబాద్) సీహెచ్ శ్రీనివాసరావు, పీడీ (అమరావతి) టి.పార్వతీశం, డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాబోయే కాలంలో లెజిస్టేటివ్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ జరగాలని ఎంపీ ఆకాంక్ష

## ఏపీ స్టేట్ లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్ 2026 కి ముఖ్యఅతిథిగా హాజరు



**విజయవాడ మేజర్ న్యూస్ :** సౌత్ ఇండియన్ లెజిస్లేటివ్ కౌన్సిల్, అసెంబ్లీ ఎమ్మెల్యేలతో క్రికెట్ పోటీలు నిర్వహించాలనే స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఆలోచనను ఎంపీ కేశినేని శివనాథ్ ప్రశంసించారు. స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఆలోచన రాబోయే కాలంలో లెజిస్టేటివ్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ కు పునాది కావాలని ఆకాంక్షించారు. ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న ఎపీ స్టేట్ లేజిస్టేటివ్ స్పోర్ట్స్ మీట్ -2026 కి ఎంపీ కేశినేని శివనాథ్ గురువారం హాజరై క్రీడలు ఆడుతున్న ప్రజాప్రతినిధులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ రాబోయే ఏడాది లెజిస్లేటివ్ సౌత్ ఇండియా ప్రీమియర్ లీగ్ కు వైజాగ్ స్టేడియం వేదిక కాబోతున్నందుకు ఆనందంగా వుందన్నారు. వీటిని ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ స్పోర్ట్స్ మీట్ ప్రజాప్రతినిధుల మధ్య ఐక్యత, ఫిట్‌నెస్, క్రీడా స్ఫూర్తి పెంపొందిస్తుందన్నారు. ప్రజా ప్రతినిధులు తమ నియోజవర్గ బాధ్యతలతో పాటు, స్పోర్ట్స్‌లో కూడా యాక్టివ్ గా పాల్గొనటాన్ని అభినందించారు. ఆల్ రౌండర్ ప్రతిభ చూపుతున్న హోం మంత్రి అనిత ను ప్రత్యేకంగా కొనియాడారు. అలాగే ఇప్పటి కి ఫిట్ నెస్ తో వుంటూ యువకులలా కనిపించే ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, బోడే ప్రసాద్ లను అభినందించారు. స్టేడియం అంతా తిరిగి ప్రజాప్రతినిధులను అప్యాయంగా ఎంపీ కేశినేని శివనాథ్ పలకరించారు.

# నేడు కంకిపాడుకు సీఎం చంద్రబాబు

## పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఈనెల 27వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కంకిపాడు మండలంలోని ఆయాన ఫంక్షన్ హాల్ కు విచ్చేయనున్న సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలుట జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పోలీసు అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం జిల్లా ఎస్పీ, సంయుక్త కలెక్టర్ ఎం నవీన్ తో కలిసి ఆయానా ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి గురువారం సాయంత్రం అయానా ఫంక్షన్ హాల్ లో జరిగే ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి ప్రయాణించే మార్గంలో వారి వాహన శ్రేణి రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తుగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన చోట్ల గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఆయాన ఫంక్షన్ హాల్ లో కెమెరాలు సరిగా పనిచేస్తున్నాయా లేదా గమనించాలన్నారు. అగ్ని ప్రమాదాలు నివారించేందుకు అగ్నిమాపక యంత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. విద్యుత్ సరఫరాకు ఎలాంటి



అంతరాయం కలగకుండా జనరేటర్లను అందుబాటులో ఉండేలా పర్యవేక్షించాలన్నారు. ముఖ్యమంత్రికి అందజేసే పుష్పగుచ్చాలను గాని ఆహార పదార్థాలను గాని ముందుగా తనిఖీ చేయాలన్నారు. ఈ పర్యటనలో జిల్లా ఎస్పీ, సంయుక్త కలెక్టర్ వెంట కే ఆర్ ఆర్ సి. ఎస్ డి సి. శ్రీదేవి, అదనపు ఎస్పీ సత్యనారాయణ,ఐ ఎస్ బి డి ఎస్ పి మరియన్ రాజు, జిల్లా అగ్నిమాపక అధికారి ఏసురత్నం, డిఎంహెచ్వో డాక్టర్ యుగంధర్, ఆహార తనిఖీ అధికారి గోపాలకృష్ణ, సి పి డి సి ఎల్ ఈ ఈ హరిబాబు, డిఎస్పీలు శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు సిఐ మురళీకృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.

# పలు దేవాలయాల్లో కోగంటి సత్యం ప్రత్యేక పూజలు

## పలు దేవాలయాల నిర్మాణాలకు ఆర్థిక చేయూత





**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొత్త కవులూరు గ్రామంలో నెలకొని ఉన్న కాళికా మాత దేవాలయాన్ని గురువారం ప్రముఖ పారిశ్రామికవేత్త కోగంటి సత్యనారాయణ (సత్యం) సందర్శించారు ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని దేవాలయ పూజారి మంత్ర ఉచ్చారణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా కాళికామాత దేవాలయ కమిటీ చైర్మన్ బొర్రా కోటేశ్వరరావు ఆయన సతీమణి సూర్యకుమారి గ్రామ పెద్దలు కలిసి దేవాలయా నికి ప్రహరీ గోడ లేదని పూజారికి నివాసం లేదని పలు సమస్యలు కోగంటి సత్యం దృష్టికి తీసుకెళ్లగా స్పందించి పరిష్కార దిశగా లక్ష రూపాయలు ప్రకటించారు.ఈ సందర్భంగా కొత్త కోవూరులో నెలకొని ఉన్న గణపతి దేవాలయం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా కోగంటి సత్యం రాకను పురస్కరించుకొని గ్రామంలో పలువురు మహిళా భక్తులు గ్రామ పెద్దలు రైతులు విరివిగా పాల్గొని కోగంటి సత్యానికి స్వాగతం పలికారు ఈ సందర్భంగా దేవాలయ పూజారి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగానే గ్రామస్తులతో రైతులతో మాట్లాడి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ లో వేంచేసి ఉన్న కోదండరాముని దేవాలయాన్ని సందర్శించారు ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ దేవాలయంలో గోపురం లేదని పలు సమస్యలను కోగంటి సత్యం దృష్టికి తీసుకెళ్లగా వెంటనే కోగంటి సత్యం స్పందించి లక్ష రూపాయలు ఆర్థిక చేయూత అందించారు ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ లు బొర్రా కోటేశ్వరరావు ఆలూరి కృష్ణారావు బొర్రా వెంకటేశ్వరరావు గరిమెళ్ళ రాజా చెరుకూరి శ్రీనివాసరావు బొర్రా గాంధీ సిహెచ్ ప్రసాద్ సిహెచ్ శివ కోటేశ్వరావు నాగభూషణాచారి ఆలయ పూజారి ఆంజనేయ చారి తదితరులతోపాటు పెనుపాక గ్రామ మాజీ సర్పంచ్ గరికపాడు జైపాల్ వై శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## మట్టి ఖర్చులకి నగదు అందజేత

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం మండలం కానూరు పంచాయతీ లోని చనిపోయినటువంటి చిటికినేటి సత్యనారాయణ కుటుంబ సభ్యులకు కృష్ణజిల్లా తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, పి ఎ సి ఎస్ అధ్యక్షులు గోపు ప్రతాప్ నరేష్ కుమార్ కలిసి కో ఆపరేటివ్ బ్యాంకు తరుపున 10,000 రూపాయలు మట్టి ఖర్చుల నిమిత్తము కుటుంబ సభ్యులకు అందజేశారు, ఏదైనా రైతుల కుటుంబాలకు ఇలాంటి సమస్యలు వస్తే మన కో ఆపరేటివ్ బ్యాంకు లోన్ సభ్యులకు తోడుగా నిలుస్తుందని చెప్పారు,ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు గోపు ప్రతాప్ నరేష్ కుమార్,గోపు వెంకటరావు, పీ ఏ సి ఎస్ సెక్రటరీ అడపా శ్రీనివాసరావు, జొన్నల నాగ మల్లేశ్వరరావు, సిదిరెడ్డి పాండురంగారావు, అల్లం వెంకటేశ్వరరావు, చిటికినేటి నాగరాజు గోపు కనక పెద్దిరాజులు, బొల్లిశెట్టి రంగా, వీర శ్రీనివాసరావు, వీర అలీ బాబు, చిటికినేటి అయ్యప్ప పాల్గొన్నారు..

## మర్రివాడలో హెల్త్ క్లినిక్ భవన నిర్మాణానికి శంఖుస్థాపన



**పమిడిముక్కల మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మర్రివాడ గ్రామంలో విలేజ్ హెల్త్ క్లినిక్ నూతన భవన నిర్మాణానికి గురువారం శంఖుస్థాపన చేశారు. గ్రామానికి చెందిన జొన్నవిత్తుల శ్రీ రాములు జ్ఞాపకార్థం వారి కుమారులైన సత్యనారాయణ శర్మ ( రిటైర్డ్ ప్రిన్సిపాల్, హిందూ కళాశాల, గుంటూరు ) కుటుంబ సభ్యులచే పంచాయతీకి వితరణ చేసిన 6 సెంట్ల స్థలములో శంఖుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యార్లగడ్డ రాజేంద్ర ప్రసాద్, గ్రామ సర్పంచ్ వంపుగడవల ఫ్రాన్సిస్ ల చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ బాలాజీ, డాక్టర్ ఇందు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# క్యాన్సర్ నిర్ధారణ శిబిరానికి విశేష స్పందన





**పామర్రు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొమరవోలు గ్రామంలో గురువారం నిర్వహించిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. క్యాన్సర్ వ్యాధిని ముందుగా గుర్తిస్తే నివారణ చాలా సులభమని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి ఎచ్.ఓ.డి డాక్టర్ కృష్ణ ప్రసాద్ వెల్లడించారు. బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా పేదలకు ఉచితగా సేవలను అందించడంతోపాటు గ్రామీణ ప్రాంతాలలో ఉచిత నిర్ధారణ శిబిరాలను నిర్వహిస్తున్నామని కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఎన్టీఆర్ ఫౌండేషన్ సహకారంతో స్థానిక ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో ఈ ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. బసవ తారకం క్యాన్సర్ ఆసుపత్రికి చెందిన వైద్యులు డాక్టర్ రవిశంకర్, డాక్టర్ జ్యోతి, డాక్టర్ శ్రావణకుమారి, డాక్టర్ మన్విత, డాక్టర్ శరత్ కుమార్, నర్సింగ్ సిబ్బంది, టెక్నీషియన్లు పాల్గొని పరీక్షలు నిర్వహించారు. స్థానిక వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది వీరికి సహకారం అందించారు. కాగా ఈ వైద్య శిబిరాన్ని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, తూర్పు కృష్ణాడెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జున్ను శోభన్ బాబు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, ఎమ్మెల్యే కుమార్ రాజా సోదరుడు వర్ల చైతన్య, తెలుగుదేశం పార్టీ నాయకులు చాట్ల రమేష్, మంతెన రామాంజనేయులు, పానుగంటి సందీప్ తదితరులు సందర్శించారు.

## ప్రైమ్ బుక్ ఆఫ్-లైన్ రిటైల్ విస్తరణ

### సంగీత మొబైల్స్‌పై ఇంటర్నేషనల్ వ్యూహాత్మక భాగస్వామ్యం



**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతీయ ఆండ్రాయిడ్ ఆధారిత ల్యాప్టాప్ రంగంలో అగ్రగామిగా ఉన్న ప్రైమ్ బుక్ తన ఆఫ్- లైన్ రిటైల్ నెట్వరుర్కీను మరింత విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. ఇందులో భాగంగా ప్రముఖ రిటైల్ సంస్థలైన సంగీత మొబైల్స్‌పై ఇంటర్నేషనల్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కుదుర్చుకుంది. ఈ విస్తరణలో భాగంగా, ప్రైమ్ బుక్ ల్యాప్టాప్లు ఇకపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లోని సంగీత మొబైల్స్ స్టోర్లలోనూ, అలాగే హైదరాబాద్, బెంగళూరులోని పాయ్ ఇంటర్నే షనల్ అవుట్లెట్లలోనూ అందుబాటులో ఉంటాయి. ఈ నిర్ణయం ప్రైమ్ బుక్ యొక్క ఓమ్నీ ఛానల్ వ్యూహాన్ని పునాదితో పాటు భౌతిక రిటైల్ లభ్యతను కూడా పెంచుతుంది.

## విజయవాడలో మైక్రో ఫుల్‌ఫిల్‌మెంట్ కేంద్రాలను ప్రారంభించిన ఫ్లిప్‌కార్ట్ మినిట్స్

**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశపు స్వదేశీ ఇ కామర్స్ మార్కెట్ ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్, దాని త్వరిత వాణిజ్య సేవ, ఫ్లిప్‌కార్ట్ మినిట్స్‌ను విజయవాడకు విస్తరిస్తున్నట్లు ఫ్లిప్‌కార్ట్ మినిట్స్ ప్రాంతీయ ప్రతినిధి కునాల్ గుప్తా తెలిపారు. రోజువారీ నిత్యావసర వస్తువులను అందించడంలో, వినియోగదారులకు సౌలభ్యం, విలువను నిర్ధారించడంలో దాని నిబద్ధతను పునరుద్ఘాటిస్తుందన్నారు. మైక్రో ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్లు (ఎంఎఫ్ సి లు) ప్రస్తుతం ఆటో నగర్, గవర్నర్ పేట, తాడేపల్లిలో ఉన్నాయి. ఇవి కిరాణా, మొబైల్స్, ఎలక్ట్రానిక్స్, అనేక ఇతర విభాగాలలో అత్యధిక శ్రేణి ఉత్పత్తులను అందిస్తున్నాయని, స్థానిక వినియోగదారుల అభిరుచులకు ఆధారంగా విజయ, ప్రియా, ఫ్రీడమ్ ఆయిల్, వెల్లంకి ఫుడ్స్ వంటి స్థానికంగా ప్రసిద్ధి చెందిన బ్రాండ్‌ల యొక్క విభిన్న శ్రేణికి అవకాశాలను ఫ్లిప్‌కార్ట్ మినిట్స్ అందిస్తుందన్నారు. ఇది రోజువారీ నిత్యావసరాలను మరింత సందర్భోచితంగా అందుబాటులో ఉంచుతుందని, విజయవాడలో అధిక డిమాండ్ ఉన్న మండలాలకు సేవలందించడానికి వ్యూహాత్మకంగా ఏర్పాటు చేసిన ఈ ఎంఎఫ్ సి లు, రోజువారీ నిత్యావసరాలు, తరచుగా ఆర్డర్ చేసే ఇతర విభాగాల యొక్క విస్తృత ఎంపికలో హైపర్‌లోకల్ డెలివరీలకు మద్దతు ఇవ్వడానికి రూపొందించబడ్డాయన్నారు. నగరంలో కొనుగోళ్లను మరింత సందర్భోచితంగా అందుబాటులో ఉంచుతాయని, వినియోగదారులకు తాజా పండ్లు, కూరగాయలను అందుబాటులో ఉంచడానికి ఫ్లిప్‌కార్ట్ విజయవాడ అంతటా వెయ్యికి పైగా స్థానిక విక్రేతలు, రైతు-ఉత్పత్తి సంస్థలతో (ఎఫ్పిఓలు) కలిసి పనిచేస్తుంది. బలమైన సరఫరా చైన్ నెట్‌వర్క్‌లు, ఏఐ ఆధారిత డిమాండ్ అంచనాల మద్దతుతో, ఫ్లిప్‌కార్ట్ మినిట్స్ స్థిరమైన వృద్ధిని ప్రారంభించడానికి, దీర్ఘకాలిక వృద్ధి కోసం జాతీయ మార్కెట్‌కు అవకాశాలను అందించేటప్పుడు వ్యూహాత్మక మార్గదర్శకత్వంతో వారిని సన్నద్ధం చేయడానికి రైతులతో సన్నిహితంగా పనిచేస్తుందని చెప్పారు.

## గుంటూరులో మైక్రో ఫుల్‌ఫిల్‌మెంట్ కేంద్రాలను ప్రారంభించిన ఫ్లిప్‌కార్ట్ మినిట్స్

**గుంటూరు మేజర్ న్యూస్ :** భారతదేశపు స్వదేశీ ఇ కామర్స్ మార్కెట్ ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్, దాని త్వరిత వాణిజ్య సేవ, ఫ్లిప్‌కార్ట్ మినిట్స్‌ను గుంటూరుకు విస్తరిస్తున్నట్లు ఫ్లిప్‌కార్ట్ మినిట్స్ ప్రాంతీయ ప్రతినిధి కునాల్ గుప్తా తెలిపారు. రోజువారీ నిత్యావసర వస్తువులను అందించడంలో, వినియోగదారులకు సౌలభ్యం, విలువను నిర్ధారించడంలో దాని నిబద్ధతను పునరుద్ఘాటిస్తుందన్నారు. మైక్రో ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్లు (ఎంఎఫ్ సి లు) ప్రస్తుతం బ్రాడిపేట, ఏటి అగ్రహారంలో ఉన్నాయని, ఇవి కిరాణా, మొబైల్స్, ఎలక్ట్రానిక్స్, అనేక ఇతర విభాగాలలో అత్యధిక శ్రేణి ఉత్పత్తులను అందిస్తున్నాయన్నారు. స్థానిక వినియోగదారుల అభిరుచులకు ఆధారంగా ప్రియా, సంగం డైరీ, ఫ్రీడమ్ ఆయిల్, పుల్లారావు బ్రదర్స్ వంటి స్థానికంగా ప్రసిద్ధి చెందిన బ్రాండ్‌ల యొక్క విభిన్న శ్రేణికి అవకాశాలను ఫ్లిప్‌కార్ట్ మినిట్స్ అందిస్తుందన్నారు. ఇది రోజువారీ నిత్యావసరాలను మరింత సందర్భోచితంగా అందుబాటులో ఉంచుతుందని, గుంటూరులో అధిక డిమాండ్ ఉన్న మండలాలకు సేవలందించడానికి వ్యూహాత్మకంగా ఏర్పాటు చేసిన ఈ ఎంఎఫ్ సి లు, రోజువారీ నిత్యావసరాలు, తరచుగా ఆర్డర్ చేసే ఇతర విభాగాల యొక్క విస్తృత ఎంపికలో హైపర్‌లోకల్ డెలివరీలకు మద్దతు ఇవ్వడానికి రూపొందించబడ్డాయి, నగరంలో కొనుగోళ్లను మరింత సందర్భోచితంగా అందుబాటులో ఉంచుతాయన్నారు. వినియోగదారులకు తాజా పండ్లు, కూరగాయలను అందుబాటులో ఉంచడానికి ఫ్లిప్‌కార్ట్ గుంటూరు అంతటా వెయ్యికి పైగా స్థానిక విక్రేతలు, రైతు ఉత్పత్తి సంస్థలతో (ఎఫ్పిఓలు) కలిసి పనిచేస్తుందన్నారు. బలమైన సరఫరా చైన్ నెట్‌వర్క్‌లు, ఏఐ ఆధారిత డిమాండ్ అంచనాల మద్దతుతో, ఫ్లిప్‌కార్ట్ మినిట్స్ స్థిరమైన వృద్ధిని ప్రారంభించడానికి, దీర్ఘకాలిక వృద్ధి కోసం జాతీయ మార్కెట్‌కు అవకాశాలను అందించేటప్పుడు వ్యూహాత్మక మార్గదర్శకత్వంతో వారిని సన్నద్ధం చేయడానికి రైతులతో సన్నిహితంగా పనిచేస్తుందని చెప్పారు.

# మార్చి 1న సుప్రీంకోర్టు సీజే సూర్యకాంత్ రాక

**అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి**

**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**



**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ వచ్చే మార్చి నెల 1 వ తేదీన కృష్ణాజిల్లా గన్నవరం విమానాశ్రయానికి విచ్చేయనున్న సందర్భంగా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి క్యాంపు కార్యాలయం నుండి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పర్యటన ఏర్పాట్లపై జిల్లా అధికారులు, విమానాశ్రయ అధికారులతో జూమ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే మార్చి నెల 1వ తేదీన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వస్తున్నారన్నారు.వారు 1 వ తేదీన మధ్యాహ్నం తిరుపతి నుండి విమానంలో బయలుదేరి గన్నవరం విమానాశ్రయానికి మధ్యాహ్నం 12:40 గంటలకు చేరుకుంటారన్నారు. అనంతరం విజయవాడలోని నోవాటెల్ కు వెళతారన్నారు. తదుపరి అదే రోజు రాత్రి 7 గంటలకు గన్నవరం విమానాశ్రయం నుండి బయలుదేరి ఢిల్లీ వెళతారన్నారు. వారితోపాటు మరో 7 మంది న్యాయమూర్తులు కూడా వచ్చే అవకాశం ఉందన్నారు. వారికి స్వాగతం, వీడ్కోలు కార్యక్రమాలు ప్రోటోకాల్ ప్రకారం అన్ని సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలన్నారు. వారి వాహనశ్రేణి రాకపోకలకు కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా సజావుగా జరగాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన చోట్ల గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలన్నారు. వారికి కావలసిన వాహనాలను సమకూర్చాలన్నారు. గన్నవరం విమానాశ్రయంలో విద్యుత్ సరఫరాకు ఎలాంటి లోటు లేకుండా, అగ్ని ప్రమాదం జరగకుండా ముందస్తుగా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఈ జూమ్ సమావేశంలో జిల్లా ఎస్పీ వి విద్యాసాగర్ నాయుడు, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గౌరవ సీజేఐ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

**ప్రతిష్టాత్మక మీడియేషన్ సింపోజియంకు వేదికగా విజయవాడ**

**కార్యక్రమం విజయవంతానికి సమిష్టిగా కృషిచేద్దాం**

**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** గౌరవ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ రాష్ట్ర పర్యటనలో భాగంగా మార్చి 1వ తేదీన విజయవాడలో పర్యటించనున్న నేపథ్యంలో కార్యక్రమం విజయవంతానికి పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని.. సమష్టి కృషితో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సీజేఐ పర్యటన నేపథ్యంలో గురువారం న్యాయశాఖతో పాటు ప్రోటోకాల్, పోలీస్, రెవెన్యూ తదితర సమన్వయ శాఖల అధికారులతో వర్చువల్‌గా జరిగిన సన్నద్ధత సమీక్షా సమావేశాన్ని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కలెక్టరేట్ నుంచి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దక్షిణ భారత్‌లోనే తొలిసారిగా అత్యంత ప్రతిష్టాత్మకంగా మీడియేషన్ (మధ్యవర్తిత్వం)పై జరగనున్న సింపోజియంకు విజయవాడ వేదిక కానుందని.. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, గౌరవ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, గౌరవ హైకోర్టు న్యాయమూర్తులతో పాటు అన్ని జిల్లాల నుంచి ప్రతినిధులు హాజరవుతారని వివరించారు. పర్యటన నేపథ్యంలో అతిథులకు అవసరమైన వసతితో పాటు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, పటిష్ట భద్రతపైనా దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం జరగనున్న ఆంత్రా లక్ష్ కన్వెన్షన్ సెంటర్ వద్ద పటిష్ట ఏర్పాట్లు చేయడంలో అధికారులు ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న కార్యక్రమంలో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయడంలో సమన్వయ శాఖల అధికారులు భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు.

## నారాయణ స్కూల్‌లో ఘనంగా ఎస్ఎల్‌సి కార్యక్రమం



**మైలవరం, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్ :** మైలవరంలోని నారాయణ పాఠశాలలో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణను పెంపొందించాలనే లక్ష్యంతో ఎస్ ఎల్ సి కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల క్లస్టర్ ప్రిన్సిపల్ సత్యానంద్, ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు మాట్లాడుతూ "విద్య అనేది కేవలం పుస్తకాల జ్ఞానానికే పరిమితం కాకుండా, విద్యార్థులను భవిష్యత్తు నాయకులుగా తీర్చిదిద్దాలి, అందుకు ఎస్ఎల్‌సి వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ గుణాలు, బాధ్యతా భావం, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయి అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే శక్తిని పొందుతారు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు నాయకత్వ నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, టీమ్ వర్క్, టైమ్ మేనేజ్మెంట్ వంటి అంశాలపై అవగాహన కల్పించే విధంగా వివిధ యాక్టివిటీ లను ఏర్పాటు చేశారు. వీటిలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసిన అనంతరం తల్లిదండ్రులు తమ అనుభవాలను పంచుకుంటూ, ఇది తమ పిల్లలలో వ్యక్తిత్వ వికాసానికి ఎంతో ఉపయోగపడిందని తెలిపారు.

## రంజాన్ తోఫా పంపిణీ



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్ :** తిరువూరు పట్టణం లైన్ బజార్ లో అబిదాఖాతున్ ఇంటి వద్ద అబిదా ఆరిఫ్ సన్స్ పేరిట పేదలకు రంజాన్ తోఫా పంపిణీ చేసిన అల్లాహ్ దైవ సేవకురాలు అబిదా ఖాతున్, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిరుపేద ముస్లిమ్స్ మహిళలకు రంజాన్ తోఫా పంపిణీ చేస్తు న్నాము తన వంతుగా సహాయకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఉపవాస దీక్షపరులకు ఇఫ్తార్ విందు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నిరుపేదలందరూ సంతోషంగా రంజాన్ పండగ జరుపుకో వాలని అన్నారు. దైవ సేవకురాలు అబిదాకు ముస్లిమ్స్ మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రయోజకులైతే సంతోషించేది తల్లిదండ్రులే....




**కెయూ ఉపకులపతి ఆచార్య కె. రాంజీ**

**కెయూలో ప్రాంగణ ఎంపికలు**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** విద్యార్థులు చదువు పూర్తి చేసిన తర్వాత మంచి ఉద్యోగం సాధించి బయటకు వెళితే ముందు సంతోషించేది మీ తల్లిదండ్రులే అనే విషయాన్ని గుర్తించి ముందడుగు వేయాలని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. రాంజీ అన్నారు. గురువారం హెటిరో డ్రగ్స్ కంపెనీ సౌజన్యం తో కృష్ణా విశ్వవిద్యాలయం ప్లేస్మెంట్, ట్రైనింగ్ విభాగం చేపట్టిన ప్రాంగణ ఎంపికలు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశం ఫార్మా రంగానికి కేంద్రంగా మారిందని, నైపుణ్యం కలిగి ఉంటే ఉద్యోగం ఖచ్చితంగా వచ్చే అవకాశం ఉంటుందని చెప్పారు. విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న ప్రాంగణ ఎంపికలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ట్రైనింగ్, ప్లేస్మెంట్ విభాగం సమన్వయకర్త ఆచార్య వైకె సుందరకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రెక్టర్ ఆచార్య ఎంవి. బసవేశ్వరరావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. ఉష, ట్రైనింగ్, ప్లేస్మెంట్ విభాగం డైరెక్టర్ డాక్టర్ కిషోర్, హెటిరో డ్రగ్స్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ ప్రాంగణ ఎంపికల్లో 46 మంది ఎమ్మెస్సీ కెమిస్ట్రీ, బి ఫార్మసీ విద్యార్థులు ఎంపికయ్యారు.



# స్వర్గపురిలో పార్థివ దేహ విశ్రమాలయ ప్రారంభం

**మరణానంతరం కూడా సౌకర్యాల కల్పన అభినందనీయం**

**కాటం వెంకట్రావు రీజినల్ హెడ్, యూనియన్ బ్యాంక్**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మనిషి మరణానంతరం కూడా సకల సౌకర్యాలతో పార్థివ దేహానికి కుటుంబ సభ్యులు అంతిమ సంస్కారాలు ప్రశాంతంగా నిర్వహించుకొనేందుకు వీలుగా, నిర్వాహకులు "స్వర్గపురి" లో ఏర్పాట్లు చేయడం అభినందనీయమని యూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ కాటం వెంకట్రావు అన్నారు.మూడు స్తంభాల సెంటర్ సమీపంలో శ్రీ అన్నపూర్ణా సహిత కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో గురువారం పార్థివ దేహ విశ్రమాలయ ప్రారంభోత్సవాన్ని యూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ కాటం వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ స్వర్గపురి నిర్మిత పార్థివ దేహ విశ్రమాలయం మరణించిన వ్యక్తి కుటుంబ సభ్యులకు ఎంతో ఉపయోగకరంగా, ఉపయుక్తంగా ఉంటుందన్నారు. బయటి ఊరి నుండి వచ్చి వెంటనే మరణానంతర విధులు, కార్యక్రమాలు నిర్వహించ లేని వారు, అద్దె గృహాలలో నివసించు వారికి, ఇతర దేశములలో నివసించే వారి పిల్లల రాక కోసం వేచి చూడ వలసిన వారికి, పార్థివ దేహ విశ్రమాలయం ఉపయుక్తంగా ఉంటుందన్నారు. పార్థివ దేహం పాడవకుండా ఫ్రీజర్లు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నగరంలో ఇలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేసిన దాతలను అభినందిస్తూ తమ యూనియన్ బ్యాంకు నుండి విశ్రమాలయానికి ఏసీ నిమిత్తం 75 వేల రూపాయలు మంజూరు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా మరణానంతర విధులు కూడా నిర్వహించటకు కావలసిన సౌకర్యాలు, సదుపాయములతో, కుల మత రహితముగా జరుపు కొనుటకు, ఏర్పాట్లు కలిగి ఉండడం పట్ల నిర్వాహకులను అభినందించారు. నూతన నిర్మాణమును తన చేతుల మీదుగా నిర్వహించడం తాను పూర్వ జన్మలో చేసుకున్న పుణ్యఫలం అన్నారు. తాను కూడా భవిష్యత్తులో ఈ స్వర్గపురికి చేదోడువాదోడుగా ఉంటానని హామీ ఇచ్చారు. "స్వర్గపురి" నిర్వాహకులు,ఆలయ కమిటీ అధ్యక్షులు దొరడ్ల హేమ ప్రకాష్ మాట్లాడుతూ దాతల దాతృత్వంతో ఈ స్వర్గపురిని అత్యంత అద్భుతంగా తీర్చి తీర్చిదిద్దుతున్నందుకు ఆనందదాయకంగా ఉందన్నారు. మరణానంతరం కూడా ఆ వ్యక్తిని సముచితంగా, ప్రశాంతంగా పుణ్యలోకా లకు పంపించాలనే సదాశయంతో ఈ కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్న దాతలకు శతకోటి వందనాలని తెలిపారు. ఈ కార్యక్రమములో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసిస్టెంట్ రీజినల్ హెడ్ ఉమా రామ లింగా రెడ్డి, కరూర్ వైశ్యా బ్యాంక్ మేనేజర్ రామ్ చరణ్ తేజ, గది నిర్మాణ సహకారం అందించిన దాతలు, గుడివాడ సోమేశ్వర రావు, శిర్విసెట్టి భాస్కర్ లు, ఆలయ కమిటీ అధ్యక్షులు దొరడ్ల హేమ ప్రకాష్, కార్యదర్శి గుడివాడ మెహెర్ ప్రసాద్, కోశాధికారి ఉడత్తు దుర్గా ప్రసాదరావు,, ఉప కార్యదర్శి వాకమల్లు శ్రీనివాస రావు,కమిటీ సభ్యులు అన్నం రామకృష్ణ బాబు రావు, కొప్పుర్తి రవి శంకర్, పాలకుర్తి శరత్ కుమార్, రాళ్ళబండి రాజారామ్,కేఆర్ కేఎం మాస్టారు, లంక గంగాధర్, గుడివాడ రవికుమార్, ఉదయగిరి సతీష్, పాలకుర్తి గిరి, తమ్మన నారాయణ రావు, ఊర రామాంజనేయులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా శ్రీ సీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్టాపన







**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** మండలం తాడంకి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవాలయ ప్రతిష్టా మహోత్సవాలు భక్తజన జయ జయ ధ్వానాల నడుమ గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయి, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. ఈ మహోత్సవాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీపీఠం వ్యవస్థాపకులు, పూజ్యశ్రీ పరిపూర్ణానంద స్వామి అమృత హస్తముల మీదుగా దేవాలయ విగ్రహాల దివ్య నూతన యంత్ర ప్రతిష్టాపనలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ, ఆగమ శాస్త్ర విధానాలను అనుసరించి ప్రతిష్టా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో సాగాయి. బ్రహ్మశ్రీ కుందుర్తి సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలోని వేద పండితుల బృందం ప్రతిష్ట క్రతువులను, పూజోత్స వాలను ఆగమానుసారం నిర్వహించారు. ఉదయం ప్రత్యేక పూజా క్రతువుల ను నిర్వహించిన అనంతరం నిర్ణయించిన శుభముహూర్తంలో శ్రీ హనుమత్ లక్ష్మణ సహిత సీతారామ విగ్రహాల ప్రతిష్టాపన శిఖర ప్రతిష్ట కార్యక్రమాలు జరిగాయి. అనంతరం స్వామివారి శాంతి కళ్యాణం నిర్వహించగా భక్తులు విశేషసంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.




**ఆలయాలు ఆధ్యాత్మిక శక్తి కేంద్రాలు**

**పూజ్యశ్రీ పరిపూర్ణానంద స్వామీజీ**

ఈ సందర్భంగా పూజ్య శ్రీ పరిపూర్ణానంద స్వామీజీ భక్తులను ఉద్దేశించి అనుగ్రహభాషణ చేస్తూ, "గ్రామాలలో దేవాలయాలు కేవలం ఆరాధనా కేంద్రాలు మాత్రమే కాకుండా, సమాజాన్ని ధర్మ మార్గంలో నడిపించే శక్తి కేంద్రాలు అని పేర్కొన్నారు. శ్రీ సీతారామచంద్రస్వామి వారి కృపతో ఈ ఆలయం తాడంకి గ్రామానికి ఆధ్యాత్మిక వెలుగును ప్రసాదిస్తుందని ఆశీర్వచనాలు అందించారు. భక్తులు సత్ సంకల్పంతో, సద్గుణాలతో జీవించాలని పరిపూర్ణానంద ప్రబోధించారు. రామనామ స్మరణతో మన జీవితం శాంతిమయంగా మారుతుంది" అని స్వామీజీ అన్నారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలను, గ్రామ పెద్దలను స్వామీజీ ప్రత్యేకంగా అభినందించారు. మరో చిన్న అయోధ్యగా తాడంకి రామాలయం ముచ్చటగా భాసిల్లుతుందని పరిపూర్ణానంద మంగళ శాసనాలను అందించారు. ఈ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్, జిల్లా టీడీపీ అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి, ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ జంపాన పూర్ణిమ, జడ్పిటిసి సభ్యురాలు ఏనుగ రమణకుమారి, తాడంకి సర్పంచ్ జంపాన ధనలక్ష్మి, ఎంపిటిసి సభ్యురాలు కూచిపూడి శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ ప్రతినిధులు అతిధులను ఈ సందర్భంగా సత్కరించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున అన్న సమారాధన నిర్వహించగా దాదాపు 8,000 మందికి పైగా భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలను ఆలయ కమిటీ ప్రతినిధులు పర్యవేక్షించారు. ఈ ప్రతిష్టా మహోత్సవాలు గ్రామ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పలువురు భక్తులు అభిప్రాయపడ్డారు.

# సచివాలయ దివ్యాంగ సిబ్బందికి సర్వేల మినహాయింపు లేదా?

**పెడన, మేజర్ న్యూస్:** ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న దివ్యాంగ ప్రభుత్వ సిబ్బందికి ఇంటింటి సర్వేలలో మినహాయింపు ఉన్న వారిని విధుల కు హాజరు కావాలని ఉన్నత అధికారులు ఆదేశించడంతో వారు తీవ్ర ఇబ్బం దులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో దివ్యాంగ ఉద్యోగులకు ప్రభుత్వం నుండి ఇంటింటికి తిరిగి సర్వే చేయడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవటం స్థానికులు కూడా వారి బాధను గమనించామం టున్నారు. అటువంటి వారిని గౌరవించాలి తప్ప ఇబ్బందులకు గురి చేయకూ డదని ప్రజలు తెలుపుతున్నారు. ప్రభుత్వం ఒక ప్రత్యేక జీవోని విడుదల చేసినా, జి ఎస్ డబ్ల్యు ఎస్ విభాగం గ్రామ వార్డు సచివాలయ కార్యనిర్వాహకుల ఎదుర్కొంటున్న సమస్యలు సర్వేల నుండి తగిన పని మినహాయింపు అభ్యర్థించగా వారికి మెమో 299109/ జి ఎస్ డబ్ల్యు ఎస్ 01/2025-1 అన్ని కలెక్టర్ కార్యాలయాలకు ఆదేశాలు వచ్చాయి అన్నారు. అయినా వారిప ట్ల ఉన్నతాధికారులు చిన్న చూపు చూడటంతో ఎవరికి చెప్పాలో తెలియక సతమతమవుతున్నామని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ఒక్కొక్క దివ్యంగా ప్రభుత్వ సచివాలయ ఉద్యోగికి 175 ఇళ్ల నుండి సర్వే నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయడంతో ఒక్కొక్క ఇంట్లో సుమారు నలుగురు, ఐదుగురు కుటుంబ సభ్యుల నుంచి సమాచారాన్ని సేకరించి ఆన్లైన్లో పొందుపరచడం లాంటి బాధ్యతలతో వారు పనిచేస్తున్నారు. ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించాలంటే దివ్యాంగులైన తమకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నా





యని ఉద్యోగాలు మానేద్దాం అనే పరిస్థితులు ఏర్పడుతున్నాయని వారు తీవ్ర ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా మహిళా దివ్యాంగ ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి ఇంకా దయనీయ పరిస్థితిలో ఉండటంతో ఉన్నతాధికారుల ఆదేశాలకు తలొగ్గి పనిచేయాల శారీరక శ్రమ వల్ల పనిచేయలేక ఇబ్బందులకు గురవ్వాలా అని చెప్పుకోలేని పరిస్థితులు మహిళా ప్రభుత్వ దివ్యాంగ ఉద్యోగులు ఉన్నారు. వీరిలో సచివాలయాల్లో అనేకమంది ఉద్యోగాలు చేస్తున్నారు. వీరిని ప్రభుత్వ కార్యాలయాల్లో పనికి కేటాయించి ఇటువంటి సర్వేల నుండి మినహాయింపు ఇస్తే బాగుంటుందని ప్రభుత్వాన్ని, కలెక్టర్ ను వేడుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జిల్లా కలెక్టర్ వీరిపై సానుభూతి చూపించి స్పందించి వీరికి తగు న్యాయం చేయాలని కోరుకుంటున్నారు.



## హ్యాండ్ పంప్ ఏర్పాటుకు పనులు ప్రారంభించిన సర్పంచ్

**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని లంకపల్లి గ్రామపంచాయతీ సచివాలయ భవనము వద్ద మండల పరిషత్ నిధులతో హ్యాండ్ పంపు ఏర్పాటు చేసేందుకు గ్రామ సర్పంచ్ వేమూరి రత్నకుమారి గురువారం పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చొప్ప వరపు నాగేశ్వరరావు, వేమూరి రమేష్, కనుమూరి వెంకటేశ్వరరావు, ముళ్లపూడి సోమయ్య, గంద్రపు స్వరూపారావు, కాటూరి వెంకటేశ్వరరావు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో రోడ్లు, డ్రెయిన్ల అభివృద్ధికి ప్రాధాన్యం

**ఇబ్రహీంపట్నం ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న**



**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** ఇబ్రహీంపట్నం మండలం కేతనకొండ గ్రామాల్లో రోడ్లు, డ్రెయిన్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఇబ్రహీంపట్నం ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న తెలిపారు.మండల పరిధిలోని కేతనకొండ గ్రామంలో మండల పరిషత్ నిధులు రూ.12 లక్షలతో సీసీ రోడ్డు, డ్రెయినేజీ నిర్మాణానికి గురువారం ఆమె శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుంచి రోడ్డు, డ్రెయినేజీ సౌకర్యం లేక ఇక్కడి ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని త్వరలోనే వారి ఇబ్బందులు తొలగిపోనున్నాయని చెప్పారు. గ్రామాల అభివృద్ధికి మండల పరిషత్ పాలకవర్గం కట్టుబడి ఉందన్నారు. ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు వివరించారు. అనంతరం ఎంపీపీ జ్యోత్స్న ను స్థానికులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నళిని ఆశాలత, ఎంపీటీసీ సభ్యుడు సువర్ణ రాజు, ఎంపీడీవో శకుంతల, టీడీపీ నాయకుడు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత గర్జనలో ఒక సామాజిక వర్గాన్ని కించపరిచేలా బండారు మాట్లాడటం బాధాకరం

## బొడ్డు వేణుగోపాలరావు, మట్టా రాధాకృష్ణ వెల్లడి

పెడన,మేజర్ న్యూస్ : ఇటీవల జరిగిన చేనేత గర్జన సమావేశానికి ముందు జరిగిన సమావేశంలో ఒక సామాజిక వర్గాన్ని కించపరిచేలా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బండారు ఆనందప్రసాద్ మాట్లాడటం చాలా బాధాకరమని రైలు తగలబెడితే గాని పట్టించుకోరా అని చెబుతూ, తగలబెట్టిన ఆ సామాజిక వర్గం వారికి డిప్యూటీ సీఎం పదవులు, వేల కోట్ల నిధులు సమకూరుస్తారా అని ప్రశ్నించడం చాలా బాధాకరమని చెబుతూ, ఆనంద ప్రసాద్ చేసిన వ్యాఖ్యలు తమను కలచివేసిందని ఆవేదనకు గురి చేసిందని కాపు సంఘం నాయకుడు మట్టా రాధాకృష్ణమూర్తి, బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు అన్నారు. ఈ మేరకు బొడ్డు నివాసంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మట్ట రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ ఒక సామాజిక వర్గం గురించి బహిరంగ సభలో మాట్లాడటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నామన్నారు. రుద్రభూమి అభివృద్ధి కార్యక్రమంలో పట్టణంలో అన్ని కులాలతో అనగా 21 కులాలతో కలిసి పనిచేసి రుద్రభూమిని అభివృద్ధి చేశామని అలా కలిసి అభివృద్ధిని సాధించాలే గాని కులాలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడటం సమంజసం కాదనే మరొకసారి ఇలా జరిగితే చూస్తూ ఊరికినేది లేదని హెచ్చరించారు. అనంతరం బొడ్డు మాట్లాడుతూ ప్రభుత్వ హయాంలో వచ్చే నెల నుండి చేనేత కార్మికులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు, పవర్ లూమ్ కార్మికులకు 500 వరకు ఉచిత విద్యుత్తు అమల్లోకి వస్తుందని అన్నారు. ఈ పథకం వల్ల లక్షల మంది కార్మికులు లబ్ధి పొందుతారని పేర్కొన్నారు.



అంతేకాక ఇటీవల చేనేతకు సంబంధించిన త్రిఫ్ట్ ఫండ్ బకాయిలను కూడా విడుదల చేశారని తెలిపారు. గత ప్రభుత్వాయాములు నేతన్న నేస్తం పథకం ఉంది మరి ఈ ప్రభుత్వం ఇస్తుందా లేదా అనే ప్రశ్నకు ఈ బడ్జెట్లో 250 కోట్లు ఫైనాన్సు అసిస్టెంట్ కింద కేటాయించిందని దానికి సంబంధించి బడ్జెట్లో 125వ పేజీ చాప్టర్ 3 లో ఇండస్ట్రీ డిపార్ట్మెంట్లో ఉందని కావాలంటే పరిశీలించుకోవాలని కోరారు. కార్మికులకు ఎన్టీఆర్ చేనేత భరోసా పథకాన్ని త్వరలో ఈ ప్రభుత్వం నిర్వహిస్తుందని స్పష్టం చేశారు. సూపర్ సిక్స్ లో ఉన్న అన్ని పథకాలను నెరవేర్చు చిరుతామని హామీ ఇచ్చారు. చేనేత గర్జనలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బండారు ఆనందప్రసాద్ ప్రజలను రెచ్చగొట్టేలా, ఉద్రేకపరిచేలా మాట్లాడటం బాధాకరమన్నారు. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అన్య అవసరాలు తీరేలా పనిచేస్తుందని స్పష్టం చేశారు. డిప్యూటీ సీఎం ఒక దిశ నిర్దేశం కలిగిన వ్యక్తి అని అలాంటి వ్యక్తిపై లేనిపోని వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య తదితరులు ఉన్నారు.

# పటిష్ట భద్రత నడుమ ఈవీఎం, వీవీప్యాట్ గోదాములు..

## ఈవీఎం, వీవీప్యాట్ గోదాము వద్ద నిరంతర పర్యవేక్షణ.. : జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ







**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఈవీఎం, వీవీప్యాట్ల గోదాముకు పకడ్బందీ భద్రత కల్పించడం జరిగినప్పటికి నిరంతర పర్యవేక్షణతో అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాలు, మార్గదర్శకాలకు అనుగుణంగా సాధారణ నెలవారీ తనిఖీలలో భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి గురువారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని ఈవీఎం, వీవీప్యాట్ల గోదామును పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరుతో పాటు అగ్నిమాపక విద్యుత్ పరికరాలను పరిశీలించి అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్లో సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్లను భద్రపరుస్తున్న గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి ఎప్పటికప్పుడు సమగ్ర నివేదికను అందించడం జరుగుతోందన్నారు. అదేవిధంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనూ మూడు నెలలకు ఒక సారి (త్రైమాసిక) తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులకు సూచించారు. ఈవీఎం, వీవీప్యాట్ల గోదాము తనిఖీలో జిల్లా కలెక్టర్ తో పాటు డిప్యూటీ సీఈవో, ఈవీఎంల నోడల్ ఆఫీసర్ ఆంజనేయులు, డీఆర్వో ఎం. లక్ష్మీనరసింహం, కందుల పరమేశ్వరరావు (ఆమ్ ఆద్మీ పార్టీ), జె.శ్రీనివాసరావు (జనసేన), బి.కృష్ణారెడ్డి (బీజేపీ), సురేష్ సిపిఐ (ఎం), కో-ఆర్డినేషన్ సూపరింటెండెంట్ పి.సలీమ్, డిప్యూటి తహాశీల్దార్ ఎ.ఎస్.ఆర్ గోపాల రెడ్డి తదితరులు ఉన్నారు.

## సఖి వన్ స్టాప్ సెంటర్ లో కాంట్రాక్టు పద్ధతిపై చేయుటకు దరఖాస్తులు చేసుకోండి

**విజయవాడ, మేజర్ న్యూస్ :** జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ సాధికారత అధికారిని షేక్ రుక్సానా సుల్తాన బేగం సఖి వన్ స్టాప్ సెంటర్ తిరువూరు ఎన్టీఆర్ జిల్లాలో 24 గంటలు షిఫ్టుల వారీగా కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుట కొరకు జిల్లా మహిళా సంక్షేమం, సాధికారత అధికారి ఎన్టీఆర్ జిల్లా విజయవాడ వారు దరఖాస్తులు ఆహ్వానించుచున్నారు. అభ్యర్థులు దరఖాస్తు ది 27. 02.2026 నుండి 04.03. 2026 లోగా చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ తిరువూరు వారి కార్యాలయములో వ్యక్తిగతంగా ఇవ్వవలెను డిపార్ట్మెంట్ వారిచే కోరిన అర్హతలు కలిగిన అభ్యర్థులు మాత్రమే జిల్లాస్థాయి ఎంపిక కమిటీ ఎన్టీఆర్ జిల్లా వారిచే ఇంటర్వ్యూకు పిలవబడుదురు. జిల్లా స్థాయి ఎంపిక కమిటీ ఎన్టీఆర్ జిల్లా వారిపై వారికి పై ప్రకటనను మార్పు చేయుటకు లేదా రద్దు చేయుటకు పూర్తి అధికారం కలిగి ఉన్నారు.

**ఖాళీల సంఖ్య :** 1.సెంటర్ అడ్మినిస్ట్రేటర్, 2.కేస్ వర్కర్, 3.పారా లీగల్ పర్సనల్, 4. లాయర్ పారామెడికల్ పర్సనల్, 5.సైకో సోషల్ కౌన్సిలర్,6.ఆఫీస్ అసిస్టెంట్ విత్ కంప్యూటర్ నాలెడ్జ్ 7.మల్టీపర్పస్ స్టాఫ్ కమ్ కుక్, 8.సెక్యూరిటీ గార్డ్ కమ్ నైట్ గార్డ్, 18 నుండి 42 సంవత్సరాల లోపు వయసుగల మహిళా అభ్యర్థులకు మాత్రమే ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు ఐదు సంవత్సరాల వయసు సడలింపు, వికలాంగ అభ్యర్థులకు 10 సంవత్సరాల వయసు సడలింపు.

పై పోస్టల్లో ఎంపిక కాబడిన అభ్యర్థులు షిఫ్టుల వారీగా 24 గంటలు పని చేయవలసి ఉంటుంది విద్యార్హతలు పూర్వపు ఉద్యోగ అనుభవం స్థానికత తిరువూరు మండల పరిధిలో వారికి ప్రాధాన్యత ఇవ్వబడును పూర్తిచేసిన దరఖాస్తును ది 04.03.2026 న సాయంత్రం 5:00 లోపు చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ తిరువూరు వారి కార్యాలయమునకు వ్యక్తిగతంగా హాజరై ఇవ్వవలెను. దరఖాస్తును ఇవ్వవలసిన చిరునామా : జైల్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డోర్ నెంబర్ 19-73 ఎమ్మార్వో ఆఫీసు రోడ్డు దగ్గర న్యూ ప్యాలస్ థియేటర్ కి ఎదురుగా తిరువూరు. ఫోన్ 9440814590 జిల్లా మహిళా శిశు సంక్షేమం, సాధికారత అధికారిని ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎల్ డిప చర్చ్ ప్రారంభోత్సవంలో బొండా సిద్దార్థ



**విజయవాడ సెంట్రల్, మేజర్ న్యూస్ :** ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు తోడుగా నిలబడే నాయకుడే నిజమైన నాయకుడు, క్రైస్తవ సోదరులకు ఎప్పుడూ చేరువగా ఉంటూ సేవలందిస్తున్న బొండా ఉమా సేవలను సభలో పలువురు అభినందించారు. గురువారం సెంట్రల్ నియోజకవర్గంలోని 60వ డివిజన్ వాంబే కాలనీ ఇ బ్లాక్లో ఎల్ డిప చర్చ్ నూతన ప్రార్ధనా మందిర ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించబడింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బొండా సిద్దార్థ విచ్చేసి నూతన ప్రార్థనా మందిరాన్ని ప్రారంభించారు.. ఈ సందర్భంగా బొండా సిద్దార్థ మాట్లాడుతూ సెంట్రల్ నియోజకవర్గంలో క్రైస్తవ సోదరులు చర్చి లేదా ఫెలోషిప్ సెంటర్ నిర్మించుకోవాలంటే గతంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వచ్చేదని, కార్పొరేషన్ అనుమతులు, పోలీస్ పర్మిషన్లు, అధికారుల ఆటంకాలు వంటి సమస్యలు తరచుగా ఎదురయ్యేవని, ముఖ్యంగా క్రిస్మస్ వంటి పర్వదినాల సమయంలో రోడ్డుపై ప్రార్థనలు నిర్వహించేందుకు కూడా అనేక అడ్డంకులు ఉండేవని గుర్తు చేశారు.. అయితే 2014లో ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత బొండా ఉమా మహేశ్వరరావు కులమతాలకు అతీతంగా మైనారిటీలకు అండగా నిలవాలనే సంకల్పంతో ముందుకు వచ్చారని, ఆ దిశగా క్రైస్తవ సోదరులకు ప్రార్థనా మందిరాల నిర్మాణంలో పూర్తి సహకారం అందించారని... సెంట్రల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బొండా ఉమామహే శ్వరరావు దాదాపు 30కు పైగా కొత్త చర్చిలు నిర్మించబడగా, ఇంకా ఎన్నో స్థలాల కేటాయింపులు, ఫెలోషిప్ సెంటర్ల ఏర్పాట్లు జరిగాయని, మీరు ధైర్యంగా ముందుకు వెళ్లండి, మీకు నేను అండగా ఉంటాను అని స్పష్టంగా చెప్పి నిర్మాణ ప్రక్రియలు సాఫీగా సాగేందుకు చర్యలు తీసుకున్నారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలోక్లస్టర్ ఇంచార్జ్ కంచి ధన శేఖర్, పాస్టర్ గోపిశెట్టి రత్నబాబు, పాస్టర్ ప్రసాద్ దైవర్తమానికులు నూతి రామన్నపాలెం, డాక్టర్ విద్యాసాగర్ రిటైర్డ్ బాయింట్ డైరెక్టర్ ఎన్టీఆర్ డిస్ట్రిక్, కోట జయశ్రీ కరూర్ వైశ్యా బ్యాంక్,స్టేట్ బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ దివి ఉమామహేశ్వర రావు, డివిజన్ అధ్యక్షులు బెవర సూర్య తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయం దగ్గర్లో జనసేన వీర మహిళ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు శిబిరాన్ని ప్రారంభిచిన ఆయన మాట్లాడుతూ అధినేత, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఇచ్చిన మార్గదర్శకాలు అనుసరించి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించాలని పార్టీ సాధకులకు సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ సభ్యత్వ రెన్యూవల్ పత్రాన్ని ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి నమోదు చేసి అందచేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, మత్స్యకార విభాగం రాష్ట్ర కార్యదర్శి లంకె యుగంధర్, జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు బచ్చు వెంకట్ నాధ్ ప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు బొప్పన భాను, కటికల బాలాజీ, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, మండల ప్రధాన కార్యదర్శి బచ్చు శ్రీహరి, మండల ఉపాధ్యక్షులు తుంగల నరేష్, జిల్లా కర్రసాము అసోసియేషన్ అధ్యక్షులు సింహాద్రి పవన్, పీఏసీఎస్ చైర్మన్ యలవర్తి చిన్నా, దేవస్థానాల డైరెక్టర్లు



కోసూరు అవినాష్, మత్తి శివపార్వతి, మండల పార్టీ కార్యదర్శి పప్పుశెట్టి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు కమ్మిలి మారిబాబు, కమ్మిలి సాయి భార్గవ, గుగ్గిలం అనీల్, గుగ్గిలం గాయత్రి, పెనుమాక రమేష్, ఆకుల నవీన్, బాలమ్మ తదితరులు పాల్గొన్నారు. ఆయా శిబిరాలకు విశేష స్పందన లభించింది. పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తమ సభ్యత్వాలు రెన్యూవల్ చేయించుకున్నారు.



## పేద కళాకారులకు ఆర్థిక సాయం

**మొవ్వ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నాట్య క్షేత్రం కూచిపూడి నాట్య కళాకారులు ఆర్థికంగా వెనకబడిన వర్గాలకు జీవిత భీమా సంస్థ విశ్రాంత డివిజనల్ మేనేజర్ దామరాజు రామారావు గురువారం ఆర్థిక సాయం అందించారు. పొట్టి శ్రీరాములు తెలుగువిశ్వవిద్యాలయం శ్రీసిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్య పీఠంలో విద్యార్థికి, నాట్యాచార్యులకు, పేద వర్గాలకు ఈ సాయాన్ని అందించగా శ్రీ బాలా త్రిపుర సుందరి గ్రంథాలయ పాలకులు ఏలేశ్వరపు వేంకటేశ్వరఫణికుమార్ ఆధ్వర్యంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాసులు వితరణ శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

## టీడీపీ నేతకు వెంకట్రామ్ పరామర్శ

**మోపిదేవి, మేజర్ న్యూస్ :** కిడ్నీ సమస్యతో బాధపడుతున్న టీడీపీ నేతను నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ పరామర్శించారు. మండల పరిధిలోని వెంకటాపురంలో టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు గొరిపర్తి వేణుగోపాలకృష్ణ కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతూ డయాలసిస్ చేయించుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయనను వెంకట్రామ్, గాంధీ క్షేత్రం కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు పరామర్శించి ధైర్యం చెప్పారు.

## మోదుమూడిలో రేషన్ షాప్ ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మోదుమూడి గ్రామంలలో నూతన రేషన్ షాపును ఏఎంసీ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఇటీవల ఖాళీగా అయిన 21 వ రేషన్ షాపును డ్వాక్రా గ్రూపుకు చెందిన కర్రా జ్ఞాన స్వరూప కు కేటాయించగా గురువారం చైర్మన్ కొల్లూరి ప్రారంభించి సరుకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ధోనీసేన నాయకులు బచ్చు నారాయణరావు, బచ్చు మల్లికార్జునరావు, బచ్చు రమణ, బచ్చు విజయలక్ష్మి, తలగడదీవి రాఘవులు, మెరుగు సోమిరెడ్డి, నాగిడి రాంబాబు, గుంటూరు వినయ్, చెన్ను బాబురావు, తదితరులు పాల్గొన్నారు..

## నూతన గృహప్రవేశంలో మాజీ ఎంపీ నందిగం సురేష్



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** బాపట్ల మాజీ పార్లమెంట్ సభ్యులు నందిగం సురేష్ గురువారం జి.కొండూరు మండలం వెలగలేరు గ్రామంలో పర్యటించారు. స్థానిక వేగలేరు గ్రామంలోని రెడ్డప్పంగల వెంకటేశ్వరరావు రత్నాలమ్మ దంపతులు నిర్మించిన నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి మాజీ ఎంపీ సురేష్ ముఖ్యఅతిథిగా హాజరై ఆ దంపతులను అభినందించారు. స్థానిక గ్రామంలోని ఉన్న పలువురు వద్దకు వెళ్లి వారిని పేరుపేరునా పలకరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రత్తిపాటి కోటేష్, వైకాపా నాయకులు దుర్గారావు, శేషయ్య, వెయ్యల వేణు, తదితరులు పాల్గొన్నారు.

## నూతులపాటి మరణం టీడీపీకి తీరని లోటు

**విజయవాడ మేజర్ న్యూస్ :** తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టి.ఎన్.ఎస్.ఎఫ్ ఉమ్మడి కృష్ణా జిల్లా మాజీ అధ్యక్షుడు నూతులపాటి నాగభూషణం భౌతిక కాయానికి ఎంపీ కేశినేని శివనాథ్ టీడీపీ నాయకులతో కలిసి నివాళులర్పించారు. పటమటలంకలోని బృందావన్ అపార్ట్మెంట్స్ లో నూతులపాటి నాగభూషణం భౌతిక కాయానికి గరువారం ఉదయం ఎంపీ కేశినేని శివనాథ్ సందర్శించి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకురాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నాగభూషణం పార్టీకి చేసిన సేవలను గుర్తు చేశారు. పార్టీ అండగా వుంటుందని కుటుంబ సభ్యులకి భరోసా ఇచ్చారు. నూతులపాటి నాగభూషణంకు నివాళులర్పించిన వారిలో ఏపీ బిల్డింగ్ అదర్ కనస్ట్రక్షన్ వర్కర్స్ అడ్వయిజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ సజ్జా అజేయ్, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్, టి.ఎన్.ఎస్.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చరణ్ సాయి లతో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయవాడలో పీఎంజే జువెల్స్ గ్రాండ్ ది వరల్డ్స్ బిగ్గెస్ట్ జ్యువలరీ ఎగ్జిబిషన్







**విజయవాడ, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్ :** విజయవాడలోని లబ్బీపేట, ఎంజీ రోడ్డులో ఉన్న తాజ్ వివంతా హోటల్‌లో మూడు రోజుల పాటు జరిగే హాఫ్-శారీ వెడ్డింగ్స్ అండ్ సెలబ్రేషన్స్ - అతిపెద్ద జ్యువెలరీ ప్రదర్శనను సినీ నటి లయ ప్రారంభించారు. 1964లో స్థాపించబడిన వారసత్వ ఆభరణాల సంస్థ పీఎంజే జువెల్స్, విజయవాడ లబ్బీపేటలోని ఎంజీ రోడ్డులో ఉన్న తాజ్ వివంతాలో మూడు రోజుల పాటు “హాఫ్-శారీ వెడ్డింగ్స్ అండ్ సెలబ్రేషన్స్“ పేరిట “ది వరల్డ్స్ బిగ్గెస్ట్ జ్యువలరీ ఎగ్జిబిషన్“ జ్యువెలరీ ప్రదర్శనను విజయవంతంగా నిర్వహిస్తోంది. ఈ ప్రదర్శన 2026 ఫిబ్రవరి 26 నుండి 28 వరకు కొనసాగుతుంది. కాబోయే వధూవరులు, హాఫ్ శారీ వేడుకలు జరుపుకునే యువతులు, వివాహాలు, పండుగలకు సిద్ధమవుతున్న కుటుంబాల నుండి ఈ ప్రదర్శనకు భారీ స్పందన లభిస్తుందని భావిస్తున్నారు. ఇది నమ్మకం, సంప్రదాయం, కళానైపుణ్యంతో కూడిన పీఎంజే వారసత్వాన్ని మరింత బలోపేతం చేస్తోంది. నటి లయతో పాటు హైదర్ అలీ, స్టేట్ హెడ్ పిఎంజె జ్యువెల్స్ మోహన్ కృష్ణ, పిఎంజె జ్యువెల్స్ విజయవాడ స్టోర్ హెడ్ వారి వినియోగదారులు కలిసి గ్రాండ్ జ్యువెలరీ ఎగ్జిబిషన్‌లో సితార హాఫ్ శారీ జ్యువెలరీ కలెక్షన్‌ను ప్రారంభించారు. ఆడపిల్లలు యవ్వనంలోకి అడుగుపెట్టే వేడుకకు నివాళిగా ఈ సేకరణను రూపొందించారు. పీఎంజే జువెల్స్ బ్రాండ్ అంబాసిడర్ సితార ఘట్టమనేని పేరు మీద రూపొందించిన ఈ కలెక్షన్ యువత, వారసత్వం, ఆశయాల కలయికగా నిలుస్తుంది. విశ్వం, దక్షిణ భారత ప్రకృతి నమూనాల నుండి ప్రేరణ పొందిన ఈ సితార కలెక్షన్, ప్రాచీన హస్తకళతో కూడిన క్లిష్టమైన డిజైన్లను కలిగి ఉంటుంది. ఇది హాఫ్ శారీ వేడుకను ఒక గర్వించదగ్గ సంప్రదాయ క్షణంగా మారుస్తుంది. ప్రస్తుతం జరుగుతున్న ఈ ప్రదర్శనలో డైమండ్ కలెక్షన్స్, రంగురాళ్ల కళాఖండాలు, సంప్రదాయ పోల్కీ ఆభరణాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

ఇవి భారతీయ కళానైపుణ్యంతో పాటు ఆధునిక హంగులను ప్రతిబింబిస్తాయి. వివాహాలు, పెళ్లికి ముందు, తర్వాత జరిగే వేడుకలు, అలాగే హాఫ్ శారీ ఫంక్షన్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన విభిన్న ఆభరణాలను కుటుంబ సభ్యులు ఒకే చోట తిలకించవచ్చు.

ఈ ప్రారంభోత్సవం సందర్భంగా నటి లయ హర్షం వ్యక్తం చేశారు. ఆమె మాట్లాడుతూ.. “పీఎంజే జువెల్స్ వారి హాఫ్-శారీ వెడ్డింగ్స్ అండ్ సెలబ్రేషన్స్ ప్రదర్శనలో సితార హాఫ్ శారీ జ్యువెలరీ కలెక్షన్‌ను ప్రారంభించడం నాకు నిజంగా చాలా ఆనందంగా ఉంది. ఈ అద్భుతమైన సితార కలెక్షన్ పాతకాలపు వారసత్వాన్ని, ఆధునిక సొబగులను మేళవించి ఆ వేడుక ప్రాముఖ్యతను చక్కగా ప్రతిబింబిస్తోంది. ఈ విశిష్టమైన వేడుక కోసం పీఎంజే జువెల్స్ ప్రత్యేకంగా ప్రపంచంలోనే అతిపెద్ద జ్యువెలరీ ప్రదర్శనను నిర్వహించడం అభినందనీయం. ఇక్కడ లభించే డిజైన్లు రాబోయే తరాలకు అమూల్యమైన ఆస్తులుగా నిలిచిపోతాయి.“అని పేర్కొన్నారు. సందర్శకులు ఈ ప్రదర్శనలో ప్రత్యేక ప్రయోజనాలను కూడా పొందవచ్చు. ప్రతి 3 లక్షల రూపాయల కొనుగోలుపై ఒక ఉచిత బంగారు నాణేన్ని అందిస్తూ, వారి వేడుకలను మరింత గుర్తుండిపోయేలా చేస్తున్నారు. భారతదేశం, అమెరికా అంతటా విస్తరిస్తున్న పీఎంజే జువెల్స్, నమ్మకమైన ఫ్యామిలీ జ్యువెలర్‌గా తన ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. సంప్రదాయం, హస్తకళ, ఆధునిక హంగులను కలబోస్తూ ప్రతి బంధాన్ని కలకాలం గుర్తుండిపోయేలా ఈ సంస్థ తీర్చిదిద్దుతోంది.

# హైకోర్టు ఉత్తర్వుల మేరకు పట్టాభిస్మారక భవన నిర్మాణానికి తగు చర్యలు చేపట్టండి

## కలెక్టర్‌ను కోరిన సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పట్టాభి స్మారక భవన నిర్మాణ కమిటీ సమావేశం గురువారం బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పివి ఫణికుమార్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ న్యా యవాది, పట్టాభి స్మారక భవన నిర్మాణ కమిటీ ఉపాధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ హైకోర్టు వారు రిట్ పిటిషన్ నెంబర్ 33303/2023లో జారీ చేసిన ఉత్తర్వులను అమలు చేయని నగర కార్పొరేషన్ కౌన్సిల్ పై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను పట్టాభి స్మారక భవన కమిటీ తరపున కోరుతున్నామన్నారు. హైకోర్టు వారి ఉత్తర్వులను నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో అమలు చేయకపోవడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. పట్టాభి స్మారక భవన కమిటీ ప్రధాన కార్యదర్శి, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, పి.వి.ఫణి కుమార్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో వెంటనే తీర్మానం చేసి పట్టాభిస్మారక నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు గడ్డం రాజు మాట్లాడుతూ పట్టాభి సీతారామయ్య మెమోరియల్ భవనాన్ని వెంటనే నిర్మించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కౌన్సిల్ పదవీ కాలం త్వరలో ముగియబోతోందని, ఇప్పటికైనా వైసీపీ మేయర్, కార్పొరేటర్లు నగర అభివృద్ధికి సహకరించి వెంటనే పట్టాభి స్మారక భవనం నిర్మాణం కోసం తీర్మానం చేసి ఆ భవన నిర్మాణంలో వైసిపి మేయర్, కార్పొరేటర్లు భాగస్వాములు అవ్వాలన్నారు. పట్టాభి స్మారక భవన నిర్మాణ కమిటీ సభ్యులు, పి ఎస్ ఎస్ ఆర్ శర్మ, నిమ్మ గడ్డ శ్రీధర్, లంకి శెట్టి సంతోష్, కేబీవీ శర్మ తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యమైన విద్యుత్తు సరఫరాకు కూటమి కృషి

### ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు

**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు సరఫరాకు ప్రత్యేక కార్యాచరణతో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని కిలేశపురం గ్రామంలో రూ.4.2 కోట్ల హడ్కో నిధులతో 33/11 కెవి విద్యుత్తు ఉపకేంద్రం నిర్మాణానికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గురువారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ కిలేశపురం గ్రామంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా ముందుచూపుతో సబ్ స్టేషన్ నిర్మాణాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. దీనివల్లలో ఓల్టేజీ, బ్రేక్ డౌన్ సమస్య తీరిపోనున్నాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలకు నిరంతరం అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయాలనే ప్రధాన లక్ష్యంతో విద్యుత్తు ఉప కేంద్రాల నిర్మాణాలకు రాష్ట్రప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.రానున్న వేసవి దృష్ట్యా విద్యుత్తు సరఫరాకు అంతరాయం లేకుండా తగు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# రసజ్ఞులసైతం రంజింపజేసిన నాట్యాంశాలు





**మొవ్వ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నాట్య క్షేత్రం కూచిపూడి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి సమేతశ్రీ రామ లింగేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం నుంచి వారం రోజులు పాటు నిర్వహించే 263వ వార్షిక కళ్యాణ వేడుకలలో భాగంగా ప్రదర్శించిన నాట్య ప్రదర్శనలు రసజ్ఞులైన సైతం రంజింపజేశాయి. శ్రీ రాధేశ్యాంకళాక్షేత్రం(హైదరాబాద్ -కూకట్.పల్లి) దండిబోట్ల వైకుంఠ నారాయణ మూర్తి శిష్యులు రాణి ప్రసన్న, జయ, గీత, అదితి, సుప్రీతి, చక్రిక, తేజస్వి, పునీతలు బ్రహ్మాంజలి, బృందావనం నిలయే అంశాన్ని రాణి, పునీత, వైష్ణవి, గీతలు, శ్రీ సరస్వతీ స్తుతిని వైష్ణవి, మోహిని ప్రవేశ దరువు నందిని ప్రదర్శించారు. ఠాగూర్ సీనియర్ ఫెలోషిప్, కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీతకళా రత్న నాట్యాచార్యడాక్టర్ వేదాంతం రాధేశ్యామ్ శిష్య బృందంచే హిందు తృప్తి, ఆత్మ యజ్ఞము అనే కూచిపూడి సాంప్రదాయ గొల్ల కలాపం ప్రదర్శన ప్రాచీన పద్ధతిన ప్రదర్శించారు. గొల్లభామగా దూరదర్శన్ కళాకారుడు నాట్యాచార్య వేదాంతం సిద్ధేంద్ర వరప్రసాద్, సూత్రధారి(బ్రహ్మ సోమయాజి), నట్వాంగం, గాత్రంపై డాక్టర్ వేదాంతం రాధేశ్యాంలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా పూర్వ రంగం నాట్యాచార్య ఏలేశ్వరపు వెంకటేశ్వర్లు, కావూరి వంశీ పవన్, చిన్నారులు పార్వతి, తపస్య,లక్ష్మి, శ్రీకృష్ణ, తాడిగడపసాయి లక్ష్మి ప్రదర్శించారు. ఈ అంశాలకు మృదంగంపై వెంపటిలక్ష్మణ కుమార్, వైలెన్ పై పాణ్యం దక్షిణామూర్తి, వేణువుపై ఇంద్రకీలాద్రి శర్మ సహకరించారు. శ్రీ నర్తన గణపతి నాట్యాలయం నిర్వాహకురాలు దీవెన సంధ్యారాణి (కూచిపూడి), నాట్యాచారిణికె.వి జ్యోతి (గుడివాడ), శ్రీ జయం కూచిపూడి నాట్యాలయం (కావలి) జి.పి.ఎస్. జాహ్నవిశిష్యబృందం, కళా రత్న పార్వతీ రామచంద్రన్(ఏలూరు) శిష్య బృందం ప్రదర్శించిన నాట్యంశాలు పలువురులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కూచిపూడి ప్రముఖులు, నాట్యాచార్యులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన కూచిపూడి సాంప్రదాయ ప్రార్థన అంబాపరాకుదేవి పరాకుతోకార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

19 వసంతాల ‘సూర్య’ మహాయజ్ఞంలో ‘సూర్య’ అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన ‘సూర్య’ కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999